ప్రకాశం జిల్లా తేది:22.06.2022

ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రకాశం పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐ.పి.ఎస్ గారు

మొబైల్ పోగొట్టుకున్న బాధితుల కళ్ళల్లో తిరిగి ఆనందం నింపుతున్న ప్రకాశం పోలీసుల సాంకేతిక ప్రతిభ
ఇప్పటి వరకు జిల్లాలో *1646* లు పైగా మొబైల్స్ ట్రేస్ చేసి భాదితులకు అందజేత

జిల్లా ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించుటకు ఎస్పీ గారు అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నారు. వాటిలో మిస్సింగ్ మొబైల్ ట్రేసింగ్ అనే ప్రత్యేక కార్యక్రమం వలన జిల్లాలో అనేక మంది ప్రజల కళ్ళల్లో తిరిగి ఆనందాన్ని నింపారు.

ప్రజలు వారి మొబైల్ ఫోన్లు పోగొట్టుకుని అనేక ఇబ్బందులు పడుతున్నారనే భావనతో జిల్లా ఎస్పీ గారు మొబైల్ మిస్సింగ్ ఫిర్యాదులను పోలీసు స్టేషన్లలో తక్షణమే స్వీకరించుటకు ఒక ప్రొఫార్మాను అందుబాటులో ఉంచి, మిస్సింగ్ మొబైల్ ట్రేస్ చేయుటకు ప్రత్యేకంగా ఒక కార్యాచరణ రూపొందించారు. జిల్లా ఎస్పీ గారు తీసుకున్న ఈ ప్రత్యేక చొరవ వలన జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు *1646* మొబైల్స్ ను నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా గుర్తించి బాధితులకు అందించడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రకాశం పోలీస్ శాఖ వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటదని తెలిపారు. మిస్సింగ్ మొబైల్స్ ను ట్రేస్ చేయుటకు ఒక ప్రత్యేక టీంను ఏర్పాటు చేసి గుర్తించడం జరుగుతుందని, మొబైల్స్ కు సంబందించిన పిర్యాదులను *CCTNS* లో కూడా ఎంట్రీ చేస్తున్నామని అన్నారు. ఈ ప్రత్యేక మిస్సింగ్ మొబైల్ ట్రేసింగ్ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా *2935* మిస్సింగ్ మొబైల్ పిర్యాదులు వచ్చాయని, ఇప్పటి వరకు సుమారు రూ.*1,64,60,000/-* విలువ గల *1646* మొబైల్ ఫోన్లను ఏడు నెలలో గుర్తించి బాధితులకు ఇవ్వడం జరిగిందని, మిగతా *800* ఫోన్ లకు సంభందించిన డేటా ఉందని వాటిని కూడా త్వరగా గుర్తిస్తామని తెలిపారు.

ప్రజలు తమ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫారం ఫిల్ చేసి రిసెప్షన్ కౌంటర్ లో ఇవ్వాలి. ప్రతిగా ఆ ఫిర్యాదుదారునికి ఫిర్యాదు స్వీకరించినట్లుగా రసీదు ఇవ్వబడుతుంది. అనంతరం పోలీసులు ఆ ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి ఆ వివరాలను *IT core* టీంకు పంపడం జరుగుతుంది. ఐటి కోర్ సిబ్బంది నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అప్లికేషన్స్ ద్వారా ఎప్పటికప్పుడు మొబైల్ ఫోనును ట్రేస్ చేసి భాదితులకు వారి ఫోన్ తిరిగి అందించటం జరుగుతుంది.

